క్లుప్తంగా

శివాలయంలో ప్రత్యేక పూజలు

పిఠాపురం: మాస శివరాత్రి సందర్భంగా గొల్లప్రోలు మండలం దుర్గాడ శివాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు రామలింగేశ్వరస్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సూర్యనమస్కారాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆధ్యాత్మికత, సేవాభావం ఎంతో అవసరం


విశ్వాసులకు వస్త్రదానం చేస్తున్న పాస్టర్ సత్యానందం

పెద్దాపురం: ఆధ్యాత్మిక భావనతో పాటు సేవా భావం ప్రతి ఒక్కరికీ అవసరమని మండలం దివిలి క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకుడు రెవరెండ్ నంగిన సత్యానందం అన్నారు. విశ్రాంతి దిన ఆరాధనల్లో భాగంగా ఆదివారం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని నూతన సంవత్సర ఎదుర్కోలు వేడుకల్లో భాగంగా మండలంలోని దివిలి, తిరుపతి, చదలాడ, కాండ్రకోట, పిఠాపురం మండలం విరవ గ్రామాల్లోని చర్చిలో విశ్వాసులకు సత్యానందం, సీజీఎం వ్యవస్థాపకులు శామ్యూల్ సుదీప్‌ల చేతుల మీదుగా వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతులు రాయవరపు వీరబాబు, పోలవరపు పైడిరాజు, కందా ప్రసాద్, జేమ్స్, అబ్రహం, ఇస్సాకు, సత్తిబాబు, అమదాల వీరబాబు, శివయ్య, గంగయ్య, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం: మున్సిపల్ కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు. ఆదివారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగ తాయారు అధ్యక్షతన ఉంటుందన్నారు. కౌన్సిల్ సభ్యులు, ఆయా మున్సిపల్ విభాగాల అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


కొత్తపల్లి: గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన గిడుతూరి వీర్రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కాగా మృతుడి కుటుంబానికి మైత్రి పరిశ్రమ అధినేత పంపన త్రినాథ్ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. ఈ మొత్తాన్ని ఆదివారం సర్పంచ్ భర్త పంపన సూర్యచంద్రరావు బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ బేతా సత్యనారాయణ, నీలం నాగేశ్వరరావు, నూలు చిన్నా, మాడెం సతీష్, పసగొడుగల శ్రీను, పొన్నాడ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి భక్తుల రద్దీ


మరిడమ్మ ఆలయంలో అన్నదానం చేస్తున్న దాతలు

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు మరిడమ్మ ఆలయంలో నిత్య అన్నదానానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ రాజమహేంద్రవరానికి చెందిన దాతలు గొల్లపల్లి ధర్మరాజు, హైదరాబాద్‌కు చెందిన మంగిపూడి కళ్యాణరావు, టంకసాల రామకంత శేషగిరిరావు సహకారంతో అన్నదానం చేస్తున్నట్టు తెలిపారు.
29జెపిటి22:పెద్దాపురం మరిడమ్మ ఆలయంలో అన్నదానంలో భక్తులు

బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా 'ఓలేటి'


వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న నాయకులు

కొత్తపల్లి: పిఠాపురం పట్టణంలోని సూర్యరాయ గ్రంథాలయంలో ఆదివారం బీజేపీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. బీజేపీ పిఠాపురం పట్టణ అధ్యక్షుడిగా ఓలేటి వెంకటేశ్వరరావు ఎన్నికైనట్లు ఆర్‌ఓ రవణం సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం వెంకటేశ్వరరావును ఆ పార్టీ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల సూర్యనారాయణ రాజు, గండి కొండలరావు, కన్వీనర్ కుర్ర కృష్ణంరాజు, పసుపులేటి సత్యనారాయణ, కుర్రి మురళీధర్, వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్లానింగ్ లేదు.. పైసా రాదు!

- ఎక్కడికక్కడ భారీస్థాయిలో ఫ్లెక్సీలు
- ప్రకటనలపై దృష్టి పెట్టని అధికారులు
- ఖజానాకు ఆదాయం కరువు
- వ్యాపారాలు దండిగా.. రాబడి దండగ

సామర్లకోట: పండగలు, వివిధ కార్యక్రమాలకు సంబంధించి ఫ్లెక్సీలు, వ్యాపార ప్రకటనల బోర్డులు ఎక్కడికక్కడ మున్సిపాలిటీ పరిధిలో దర్శనమిస్తున్నాయి. వీటి పరిమాణం ఆధారంగా కొంత రుసుము మున్సిపాలిటీకి చెల్లించి దాని ప్రదర్శనకు అనుమతి పొందాల్సి ఉంటుంది. అధికారులు మాత్రం ఆదాయ మార్గాన్ని పట్టించుకున్నట్టు లేదు. పట్టణ పరిధిలో సుమారు 300 వరకు ప్రకటనల



ఫ్లైఓవర్ గోడలపై భారీ ప్రకటన

బోర్డులు ఉన్నట్లు అంచనా. వీటిపై మరి విజిలెన్స్ అధికారులు తీసుకుంటున్న చర్యలేమిటన్నది వారికే తెలియాలి. మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల సిబ్బందితో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రకటనల బోర్డులపై ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ అటువంటి చర్యలేవీ వారి నుంచి కనపడడం లేదు.

ముఖ్య కూడళ్లలో ప్రమాదకరంగా..

ఎంతో రద్దీగా ఉండే ముఖ్య కూడళ్లలో ఆకర్షణీయమైన భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రకటనలు ఎవరైనా చూడడానికే కాబట్టి వాహన చోదకులు వారి డ్రైవింగ్‌పై కాకుండా వాటిపై దృష్టి పెట్టి పలు సందర్భాలలో ప్రమాదాల పాలవుతున్నారు. మరో వైపు రాజకీయ పక్షాల ఫ్లెక్సీలు, వాటిపై వివాదాలు ఇలా వాటితో ఎన్నెన్నో సమస్యలు. ఏడాది కేవలం రూ.80 వేలు మాత్రమే ప్రకటనల ఆదాయం సమకూరడంపై కౌన్సిలర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. లైటింగ్ ఉన్న రెండున్నర చదరపు అడుగుల బోర్డుకు రూ.270, సాధారణ బోర్డుకు రూ.180 పన్ను ఉన్నట్లు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు చెప్తున్నారు.


ఫ్లైఓవర్ కూడలిలో ఓ భారీ ప్రకటన ఫ్లెక్సీ

ఆదాయంపై శ్రద్ధ లేని అధికారులు



మున్సిపాలిటీ ఆదాయం పెంచాలనే ఆలోచన అధికారులలో ఏమాత్రం కనిపించడం లేదు. లోకల్ టీవీ చానల్‌లో ప్రకటనల నుంచి పన్నులు వసూలు చేయడం లేదు. బయట కనపడే ఫ్లెక్సీలపై, ప్రకటనలపై, కేబుల్ స్తంభాలపై పన్నులు వేయాలి. వీటి వేటిపైనా రావలసిన స్థాయిలో ఖజానాకు ఆదాయం సమకూరడం లేదు. గతంలో ఈ ఆదాయం నుంచే మున్సిపల్ ఉద్యోగులకు జీతాల ఇచ్చేవారు. దాంతో ఆదాయంపై శ్రద్ధ చూపేవారు. ప్రస్తుతం మున్సిపల్ ఉద్యోగులకు ట్రెజరీల ద్వారా జీతాల చెల్లింపు, ప్రతీ నెలా టంఛనుగా జీతాలు రావడంతో ఈ వసూళ్లపై అధికారులు శ్రద్ధ చూపడం లేదు.

– వారా సుధాకర్, బలుసుల పేట, సామర్లకోట

మున్సిపల్ ఆదాయంపై దృష్టి



మున్సిపాలిటీ ప్రకటనల ఆదాయం తక్కువగా ఉంది. ఆదాయంపై దృష్టి సారించడం జరుగుతుంది. పట్టణంలో ప్రకటనల బోర్డులను పరిశీలించడం జరిగింది. జనవరి 3 తరువాత ఫ్లెక్సీలు తొలగించాలని జిల్లా కలెక్టరు, మున్సిపల్ మంత్రి నుంచి ఆదేశాలు వచ్చాయి. రాజకీయ నాయకుల ప్రకటనల బోర్డులు మూడు రోజుల కంటే మించి ఉండటానికి వీలు లేదు. ఈ మేరకు పట్టణంలో ప్రచారం చేసి చర్యలు తీసుకొంటాం. ప్రతీ ప్రకటన బోర్డు దారునకు నోటీసులు జారీ చేస్తాం.

– ఎ.శ్రీవిద్య, మున్సిపల్ కమిషనర్, సామర్లకోట

గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సామర్లకోట: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు నిర్వహించే గ్రీవెన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టరు ఆదేశాలతో మండల పరిషత్ కార్యాలయంలో గ్రీవెన్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనేక మంది కాకినాడ వెళ్లి గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు ఇస్తున్నారని అవి తిరిగి సామర్లకోటకే వస్తున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని స్థానికంగా ఫిర్యాదులు అందజేసి సకాలంలో సమస్యల పరిష్కారం పొందాలన్నారు. ఈ మేరకు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రీవెన్స్‌కు హాజరు కావాలన్నారు.

నేడు స్వగ్రామానికి కబడ్డీ అంపైర్ మురళీకుమార్

సామర్లకోట: దేశంలో జరిగిన ప్రో కబడ్డీ మ్యాచ్‌లకు 10 పర్యాయాలు అంపైర్ వ్యవహరించడమే కాకుండా ఈ నెల 28న ఆస్ట్రేలియాలో జరిగిన కబడ్డీ మ్యాచ్‌కు అంపైర్‌గా వ్యవహరించిన బోగిళ్ల మురళీకుమార్ సోమవారం స్వగ్రామానికి రానున్నారు. ఈ మేరకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాసు విలేకర్లకు వివరాలు తెలిపారు. ఆస్ట్రేలియా నుంచి ముంబాయిలో దిగి అచ్చట నుంచి విమానంలో విశాఖకు, అక్కడి నుంచి సామర్లకోటకు రోడ్డు మార్గంలో వస్తారన్నారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ఇండియా–ఆస్ట్రేలియా లెజెండర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌కు ఆయన ప్రధాన అంపైర్‌గా వ్యవహరించారని చెప్పారు. భారత అంపైర్లకు ఆయన అక్కడ నాయకత్వం వహించారని శ్రీనివాసు చెప్పారు.

నలభై ఏళ్లకు కలసి.. నాటి వయసుకు వెళ్లి..


మహారాణి కళాశాల 1993-1998 డిగ్రీ పూర్వ విద్యార్థులు


లక్ష్మీనరసాపురంలో 21 ఏళ్ల తరువాత కలసిన పూర్వ విద్యార్థులు

పెద్దాపురం: మన అనే ఫీలింగ్‌లో ఉండే కిక్కే వేరు కదా.. ఆ మన అనేది మనవాడైతే.. మన స్నేహితుడైతే.. మన సహ విద్యార్థి అయితే.. ఎన్నటికీ మన వాడుగా ఉండే మనసున్నవాడైతే.. చాలుగా జీవితానికి. ఒక్కడు చాలు అలాంటి వాడు. ఇదిగో ఇక్కడ కలిసారు అలాంటి మనవారంతా.. నలభై ఏళ్లకి. ఇన్నాళ్లూ ఏదో ఫోన్లలోనో, అడపా దడపా ఏదో మాధ్యమంలో పలకరింపుల్లోలా కాకుండా ప్రత్యక్షంగా ఎదురైతే ఆ ఆనందమే వేరు కదా. నలభై ఏళ్లకు కలసిన వారందరూ ఆనాటి చిచ్చరపిడుగులై ఒరేయ్ అనో.. నిక్‌నేమ్‌లతోనో పిలుచుకుంటూ కొంటె పనులు, కొట్లాటలు, అల్లర్లను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. పెద్దాపురం మహారాణి కళాశాల 1993–98 బీఎస్సీ సీబీజెడ్ పూర్వ విద్యార్థులు ఆదివారం వైభవ్ ఎన్‌క్లేవ్‌లో చేసిన సందడి. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ప్రతి విద్యార్థి తమ కళాశాల సమయంలో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సుందరపల్లి శివనాగరాజు, డాక్టర్ దాదాజీ, సూరిబాబు, సత్యం, సుబ్బు, ప్రశాంతి, లత, ప్రసన్న, బాల తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొత్తపల్లి: మండలంలోని లక్ష్మీనరసాపురం గురుకుల బాలుర పాఠశాలలో 1995–2003 మధ్య చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 21 ఏళ్ల తరువాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ ఆత్మీయ కలయికకు కృషి చేసిన విద్యార్థులను అలనాటి గురువులు అభినందించారు.

వంట సామగ్రి అందజేత

పిఠాపురం: స్థానిక వైఖానస సంఘ సభ్యులకు ఆదివారం దాతలు సుమారు రూ.60 వేల విలువ చేసే వంట సామగ్రిని అందించారు. హైదరాబాద్‌కు చెందిన నాగభట్ల వెంకటరమణమ్మ కుమరులు సీతారామమూర్తి, కనకదుర్గ దంపతులు సుమారు రూ.30 వేలు విలువ గల వంట సామగ్రి, రూ.20 వేల విలువైన రోలు, రోకలి, పెళ్లి పీట అందించారు. పిఠాపురానికి చెందిన నందగోపాలకృష్ణ నాగమణి దంపతులు రూ.10 వేలు విలువైన భోజనం బల్లలు అందించినట్లు వైఖానస సంఘం సభ్యులు పెద్దింటి విజయ జనార్ధనాచార్యులు తెలిపారు.

జూదాలు ఆడితే కఠిన చర్యలు


తాటిపర్తిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్, పోలీసులు

కొత్తపల్లి: సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామాల్లో కోడి పందేలు, గుండాట, పేకాట వంటి జూదాలు అడితే కఠిన చర్యలు తీసుకుంటామని పిఠాపురం సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఆదివారం ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతిఒక్కరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు. యువత జూదాల జోలికి పోవద్దన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా కోడి పందేలు, గుండాట, పేకాట, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గొల్లప్రోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలోత్సవం భళా..


వస్త్రధారణ పోటీల్లో పాల్గొన్న చిన్నారి

- జేఎన్‌టీయూకేలో ముగిసిన క్రియ పిల్లల పండుగ
- విద్యార్థులు, తల్లిదండ్రులతో కోలాహలం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): అసలే ఆదివారం. ఆపై సెలవు రోజు కావడంతో పిల్లలతో ఆటవిడుపుగా ఉంటుదని తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకుని జేఎన్‌టీయూకేలో నిర్వహిస్తున్న క్రియ పిల్లల పండుగకు రావడంతో వర్సిటీ ప్రాంగణమంతా పిల్లలతో కిటకిటలాడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను వారంతా వీక్షించి సందడిగా గడిపారు. చిన్నారుల ప్రదర్శించిన వేషధారణలతో సెల్ఫీలు దిగుతూ ఆనందంగా గడిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం విద్యార్థులు బృందాలుగా వచ్చి కార్యక్రమాలను వీక్షించారు.


జానపద నృత్యంలో ప్రతిభ చూపుతూ..


కొమ్మకొమ్మకో పాపాయి..


నృత్యాలను సెల్‌ఫోన్‌లో బంధిస్తూ ..


బాల భీమయ్య..


పక్షుల కోసం గూటి నిర్మాణంలో విద్యార్థి..

క్రియ విజేతలు వీరే..

క్లాసికల్ డాన్స్ సబ్ జూనియర్స్ విభాగంలో భాష్యం పీఎస్, రామచంద్రపురం, ఆశ్రమం ఎంఎస్, గైగోలుపాడు, కాకినాడ, వీవీఎస్ పీఎస్ కొత్తపల్లి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. కన్సొలేషన్ బహుమతులను కాకినాడ ఎంఎస్ వలసపాకల, ఎంపీపీఎస్ వాకాడ గెలుచుకున్నారు.

ఫోక్ డాన్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను ఉషోదయ మెరిట్ స్కూల్ హెచ్‌ఎస్ సూర్యారావుపేట, శ్రీ సిద్ధార్థ విద్యా నికేతన్ యుపీఎస్ వాకలపూడి, మూర్తి హెచ్‌ఎస్ రమణయ్యపేట సాధించారు. కన్సొలేషన్ బహుమతులను ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ నక్కపల్లి, విశాఖపట్నం, ఎంఎస్‌ఆర్ పీహెచ్ గరల్స్ హైస్కూల్, వెంకటరత్నపురం, కాకినాడ దక్కించుకున్నారు.

సోలో సాంగ్స్ విభాగంలో ఎం.రమ్యశ్రీ, రెడ్‌క్రాస్ గ్రీన్‌ఫీల్డ్ బిల్డ్ స్కూల్, కాకినాడ ప్రథమ, కందుగుల పాలి నికెల్లి, సూర్యప్రకాష్ స్కూల్, తుని ద్వితీయ, పి.వర్షిణి, ఎస్‌బీఎంఆర్ గవర్నమెంట్ స్కూల్, జగ్గయ్యచెరువు తృతీయ స్థానాలను గెలుచుకోగా, కన్సొలేషన్‌ను డి.తేజశ్వి, విద్యాంజలి కాకినాడ, కె.భార్గవ షణ్ముఖ ఆశ్రమం స్కూల్, కాకినాడ దక్కించుకున్నారు.

క్లాసికల్ డాన్స్ సీనియర్స్ విభాగంలో శరణ్య ఎంఎస్ వేమవరం, గ్రీన్‌ఫీల్డ్ హెచ్‌ఎస్ వాకాడ, జెడ్పీహెచ్‌ఎస్ పండూరు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. కన్సొలేషన్ బహుమతులను విద్యాంజలి హెచ్‌ఎస్, కాకినాడ, గాయత్రి ఎంఎస్ పెదపూడి దక్కించుకున్నాయి.

సాంగ్స్ సోలో విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను లాస్య, ప్రగతి లిటిల్ హెఎస్, గాంధీనగర్, హిమత్ శ్రీరామ్, శ్రీచైతన్య హెచ్‌ఎస్, మొగలికుదురు, నిఖిల్, లయోలా స్కూల్ తుని దక్కించుకున్నారు. కన్సొలేషన్లను రాజేష్‌కుమార్ ఎంపీయూపీఎస్ మేడిచెర్లపాలెం, యశశ్రీ, కాకినాడ హెచ్‌ఎస్, వలసపాకల కైవసం చేసుకున్నారు.

ప్రాజెక్టు వర్క్ విభాగంలో సీహెచ్ జోసెఫ్–జెడ్పీహెచ్‌ఎస్ వాకతిప్ప, ఎం.మోహన్–జెడ్పీహెచ్‌ఎస్, తేటగుంట, ఎస్.రోషిణి– విద్యాంజలి, కాకినాడ వరుసగా మూడు స్థానాలను దక్కించుకున్నారు. కన్సొలేషన్స్‌ను వి.స మీర–జెడ్పీహెచ్‌ఎస్, తాళ్లరేవు, కె.రమ్యశ్రీ– శ్రీ వివేకానంద హెచ్‌ఎస్ చొల్లంగిపేట గెలుచుకున్నారు.

సోలో సాంగ్స్ సబ్ జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని వేదుల శ్రీ కస్తూర్బా మిహిర, సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్, కాకినాడ, ద్వితీయ స్థానాన్ని సోనాలీ దీపిక–శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్, కాకినాడ, తృతీయస్థానాన్ని వెంకట వేద సంహిత వేము– శరణ్య హెచ్‌ఎస్, జి.వేమవరం, కన్సొలేషన్లను ధర్మ తేజస్విని–లయోల పీఎస్, తుని, ఆర్.సత్యపర్ణిక–మిలీనియమ్ పీఎస్, కాకినాడ కైవసం చేసుకున్నారు.

ప్రాజెక్టు వర్క్ సబ్ జూనియర్స్ విభాగంలో డి.మోహన్ యజ్ఞ–లయోల పీఎస్ తుని, ఎం.బాలత్రిపురసుందరి–ఎంపీయూపీఎస్ మేడిచెర్లపాలెం, గుడిమెళ్లంక, పి.గౌతమి వెంకట లక్ష్మి–ఎంపీయూపీఎస్ చందుర్తి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకోగా, కన్సొలేషన్ విభాగంలో ఐ.ప్రణీత–విద్యాంజలి, కాకినాడ, ఎస్‌కె యూసఫ్ రెహన–జోయ్ యూపీ స్కూల్, కాకినాడ దక్కించుకున్నారు.

క్విజ్ సీనియర్స్ విభాగంలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎన్.శ్రీతేజ వర్మ, ఎం.మనోహర్–భాష్యం స్కూల్, బి.బాలవెంకటేష్, రామ ధైర్య సుమిత్–ఆదిత్య టాలెంట్ స్కూల్, కె.భార్గవ షణ్ముఖ శ్రీనివాస్, జి.కృష్ణ సంహిత–ఆశ్రమ పబ్లిక్‌స్కూల్, కన్సొలేషన్ బహుమతిని యూవీ గీతమాధురి, బి.సుధీర్‌కుమార్–జెడ్పీహెచ్‌ఎస్ ఉండూరు కైవసం చేసుకున్నారు.

ప్రాజెక్టు వర్క్ జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని పి.విజయ వర్ష– జోయ్ ఏపీ స్కూల్, ద్వితీయ స్థానాన్ని కాకినాడ, కె.అఖిలేష్–ఎంపీయూపీఎస్ చెందుర్తి, తృతీయ స్థానాన్ని వి.శ్రీనిధి–లయోలా స్కూల్ తుని కైవసం చేసుకోగా, కన్సొలేషన్లను వై.లోహిత్ ప్రసన్నశ్రీ వివేక్–ఎంపీయూపీఎస్, మేడిచెర్లపాలెం, నిట్టాల భార్గవి–ఆరోమాస్ బీబీ యూపీఎస్, కాకినాడ దక్కించుకున్నారు.

డ్రాయింగ్ సబ్ జూనియర్ పోటీలలో జె.ధనుంజయ్–శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్, ఆర్.జీవన్ కల్యాణ్–ఎంపీయూపీఎస్ శ్రీరామ్‌పురం, సాయిశ్రీ చాత్ర–శుభానికేతన్ స్కూల్ వరుసగా మూడు స్థానాలను కైవసం చేసుకోగా, కన్సొలేషన్స్ విభాగంలో డి.కౌశిక్–లిటిల్ ఉడ్స్ స్కూల్, ఎ.కౌశల్ సత్యకుమార్–జోయ్ యూపీ స్కూల్ దక్కించుకున్నారు.

డ్రాయింగ్ జూనియర్స్ విభాగంలో వరుసగా కొల్లు గీతిక రమ్య–ఆదిత్య హెచ్‌ఎస్ గంగరాజునగర్, ఎం.షణ్ముఖ–విద్యాంజలి, కాకినాడ, డి.అనంతలక్ష్మి–ఎంపీయూపీ స్కూల్ ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను కైవసం చేసుకోగా, కన్సొలేషన్లను దండు సతీష్–ఏఎంజీ హైస్కూల్ డెయిరీ ఫారమ్‌సెంటర్, డి.అభిరామ చంద్రన్–ఆశ్రమ పబ్లిక్‌స్కూల్, కాకినాడ కైవసం చేసుకున్నారు.